పచ్చని పల్లెలో
మధురమైన
అతడి అనుభవాలు?

# బావాబావాపన్నీరు

ధనరాజ
జ్ఞానేశ్వర్
కథ

బస్సు దుమ్ము రేపుకుంటూ ముందుకు సాగిపోయింది.

అందులోంచి దిగిన నేను అది వదలిన దుమ్మును పీలుస్తూ, కుడిచేత్తో మొహం మీద పట్టిన చెమటను తుడుచుకుంటూ ముందుకు కదిలాను.

బస్సు తాలూకు శబ్దం అంతరించగానే, చాలా నిర్మలమైన, ఆహ్లాదకరమైన నిశ్శబ్దం ఆ ప్రాంతమంతా అలుముకుంది.

పైర్లు పచ్చగా మెరిసిపోతూ, గాలికి అలల్లా తేలియాడుతున్నాయి. దూరంగా పెరిగిన చెట్లు నా రాకకు ఆహ్వానం పలుకుతున్నట్టుగా తలలూపుతున్నాయి.

ఆ ప్రాంతంలో ఆ సమయంలో మనిష న్న ప్రాణి ఎవరూ లేరక్కడ.

ఇదే సమయంలో హైదరాబాద్ లాంటి నగరమైతేనా? జనసందోహంతో ఎంత తొక్కిసలాటగా వుంటుందో

రెండింటి మధ్య ఎంత వ్యత్యాసం?

అక్కడంతా కలుషితమైన వాతావరణం

బస్సులు, స్కూటర్లు లారీలు, వివిధ రకాల వాహనాలు వదిలే పొగతో, మనుషుల మొహాలు అలసటతో పీక్కుపోయి— "ఎందుకు బ్రతుకుతున్నాంరా భగవంతుడా?" అన్నంత నిర్వేదంతో కూడుకుని వుంటాయి

కాని ఇక్కడ...

పల్లెగాలి, స్వచ్ఛమైన వాతావరణం, ప్రశాంతమైన జీవితంతో మనిషి ఆయుర్దాయం మరింత పెంచే వాతావరణ పరిస్థితులలో అందరూ హాయిగా వున్నట్టుగా తోస్తుంది. అక్కడి మనుషుల్లో అంతా కృత్రిమమైన



[illegible]. మనుషులను [illegible] చూసి పక్కకు తప్పుకుపోతారే తప్ప, మనిషికి మనిషి సాయం అవసరమన్న సంగతే గుర్తించరు.

[illegible] న్నాయి.

ఐదు సంవత్సరాల క్రితం హైదరాబాదులో ఉద్యోగం వస్తే, దూరంగా మెరిసే

కొండలు నునుపన్న చందాన, అక్కడి పరిస్థితులను ఆకళింపు చేసుకోకుండా, "నగరం నన్ను పిలుస్తోంది రారమ్మని" అని పాడుకుంటూ వెళ్లిన వాణ్ణి. అక్కడ వున్న రెండు సంవత్సరాలకే అర్థమయ్యింది. అది జనంతో కూడుకున్న అరణ్యమని.

అయినా తప్పదు. జీవితమన్నాక అన్నీ సుఖాలమయమే కాదు. కష్టాల కడలులూ ఉంటాయి. స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్ ఎక్కడయినా తప్పదు అని అక్కడే వున్నాను.

నా కాలు దేన్లోనో పడడంతో ఆలోచనల దారం తెగింది.

కాలి వంక చూసుకున్నాను. బురద..

"ఛీ... ఛీ... ఈ పల్లెటూళ్ళే ఇంత! ఎప్పుడు డెవలప్ అవుతాయో. ఈ రోడ్లెప్పుడు బాగుపడతాయో" తిట్టుకున్నాను.

క్షణం క్రితం ఈ వాతావరణాన్ని, ఈ పరిసరాలనీ మెచ్చుకునిన నేను అన్యాపదేశంగా అవే పరిసరాలను తిట్టుకోవడం, మనిషి లోని ద్వంద్వ ప్రమాణాలకి నిదర్శనం.

హైదరాబాద్‌లో మాత్రం రోడ్లు ఇంతకన్నా ఘోరంగా లేవూ? నన్ను నేను సమర్థించుకుని ప్రక్కన వున్న కాలువలో నా కాలిని, చెప్పునీ శుభ్రంగా కడుక్కుని ముందుకు సాగాను.

"పవిత్ర ఎలా వుందో?" తిరిగి నా ఆలోచనలు కొత్త దారిలో పడ్డాయి.

"ఈ ఏడాదయినా మావయ్య మా పెళ్లి జరిపితే బాగుణ్ను" అనిపించింది నాకు.

వాస్తవానికి అలా అనిపించడం నాకు కొత్త కాదు. గత నాలుగు సంవత్సరాలుగా నా మనసులో మెదులుతున్న కోరిక అది. చిన్నతనంలోనే మా యిద్దరికీ వరసలు కలిపి, భార్యాభర్తలన్న ముద్ర వేశారంతా.

అప్పట్నుంచీ 'పవిత్ర నా భార్య' అన్న ఆలోచన మనసులో వుండి వయసుతోపాటు, అదీ పెరిగి, ఇప్పుడు వటవృక్షమంతయ్యింది.

అక్కడ వంటరి జీవితం దుర్భరంగా వుంది. హోటల్లో తిండి ఎన్ని సంవత్సరాలని తినను? తిని తిని నా నాలుక అన్ని కూరగాయల రుచిని మరిచిపోయింది.

మామయ్య పెళ్లి విషయమనగానే— "పెళ్లంటే మాటలా? అదో పెద్ద తతంగం. పంట చేతికొస్తే గానీ చెయ్యలేను అని చేతులెత్తాడు.

గత్యంతరం లేక రోజుల్నీ, నెలల్నీ, సంవత్సరాల్నీ లెక్కపెడుతూ కూర్చోవడమే నా వంతు పనిగా మిగిలింది.

ఇక తప్పదన్నట్టుగా— ఈసారి బయలుదేరాను— పెళ్లి జరుపుతావా? మరో అమ్మాయిని చూసుకోనా? అని కచ్చితంగా అడిగి అటో ఇటో తేల్చుకు వద్దామని.

ఆలోచనల దారిలో పయనిస్తూనే వూర్లోకి ప్రవేశించాను.

"ఎవరూ ప్రసాదు? ఏమయ్యా ఈ ఏడాదయినా పప్పన్నం పెట్టిస్తావా మీ మామతో" అంటూ ఎదురయ్యాడు మా మయ్య ఫ్రెండు మాధవస్వామి.

"నా పెళ్లి ఎంత ఎగతాళిగా మారిందో, మా మావయ్య కారణంగా" మనసులో అనుకున్నాను.

దానికి సమాధానమివ్వకుండా—'బాగున్నారా బాబాయి గారూ!' కుశల మడిగాను.

దానికి సమాధానం చెప్పి, అమ్మానాన్న కుశల మడిగి వెళ్లాపోయాడాయన.

ఐదు నిమిషాల్లో మావయ్య ఇంటిని చేరుకున్నాను. 'అత్తయ్యా..' అని పిలుస్తూ నా పిలుపుకి సమాధానంగా— ఓ మెరుపు మెరిసి అంతలోనే మాయమైంది. సరిగా చూద్దామనుకునేంతలో— 'అమ్మా! పట్నం నుండి బావొచ్చాడు' అన్న మాట వినిపించింది లోపలి నుండి.

అంటే— అది.. ఆమె.. పవిత్ర.. 'నా పవిత్ర'..

ఆ మాట ఎంతో సంతోషాన్ని కలిగించింది గుండెలో.

నే తేరుకునే లోగా, అత్తయ్య లోపలి నుండి బయటికి వచ్చింది— రాబాబు.. ఇదేనా రావడం!' అని పలకరిస్తూ.

"అవునత్తయ్యా!" అని లోపలికి తొంగి చూడడానికి ప్రయత్నించాను.

"అమ్మా నాన్నా కులాసా!" అడిగింది అత్తయ్య.

ఆ..ఆ.. అన్నాను నేను అదే ధ్యాసలో.

అవస్థ గమనించినట్టుంది అత్తయ్య— 'పవిత్రా! బావకు నీళ్ల తెచ్చివ్వమ్మా! అని లోపలికి వెళ్లిపోయింది.

రెండు నిమిషాల్లోగా తడబడే అడుగులతో చేతిలో చెంబుతో పవిత్ర నా దగ్గరకు రాసాగింది.


తలవంచుకున్న పవిత్రతో— 'తలెత్తి చూస్తే తప్పేం కాదులే!' అన్నాను చిన్నగా నవ్వి.

అందంగా తలెగరేసి— 'పో బావా!' అంటూ చెంబుచేతిలో పెట్టి వెళ్లిపోయింది.

కాళ్లు కడుక్కుని వచ్చి యథాస్థానంలో కూర్చున్నాను.

టీ కలుపుకు వచ్చిన అత్తయ్యతో— 'వెళతానత్తయ్యా!' అన్నాను లేచే ప్రయత్నమేదీ చెయ్యకుండానే.

"ఎక్కడికి?" అంది కంగారుగా అత్తయ్య.



''హైదరాబాద్‌కి'' అన్నాను నవ్వి.

''అయ్యో! వచ్చి అయిదు నిమిషాలవ్వలేదు. అప్పుడే వెళతావా?'' అంది అత్తయ్య మరింత కంగారుగా.

''మరే! ఇందాక పవిత్ర పో బావా! అంది. ఇంకెందుకు ఉండడం?'' అన్నాను నేను నవ్వి.

అత్తయ్య అర్థం చేసుకుని 'అదా!' అని — దాని మాటలకేంలే బాబూ! సిగ్గుపడి వుంటుంది అంది తిరిగి.

టీ కప్పు అందించాక తాగుతూ— పంటలెలా వున్నాయత్తయ్యా! అనడిగాను.

గాఢంగా నిట్టూర్చింది అత్తయ్య— 'ఈ రోజుల్లో పొలాలున్నవారి మొహం చూసేదెవర్లే నాయనా!' అంది బాధగా.

రైతుల కష్టాలన్నీ వివరించినట్టయ్యిందా మాటతో.

మాట మార్చాలని— ''మావయ్య ఏడీ? కన్పించడేం?'' అన్నాను.

'పొలానికే వెళ్లాడు. ఈ ఏడాదయినా మీ పెళ్లి చేయాలని ఎంతగా అనుకున్నామో! అనుకున్నది ఒక్కటీ జరగడం లేదు' అంది నిట్టూర్చి.

ఖాళీ టీ కప్పు అందించి— ''నేనూ పొలానికి వెళతానత్తయ్యా. మావయ్యను చూడాలని వుంది అన్నాను లేస్తూ.

'ఒక్కడివీ వెళ్లగలవా? వుండు పవిత్రా, నువ్వూ కలసి వెళుదురుగానీ' అనేసి లోపలికి వెళ్లింది.

''ఇదీ మంచిదే! కాబోయే భార్యతో కాస్త ఎంజాయ్‌మెంటు'' అనుకుని, తిరిగి కూర్చున్నాను. పావుగంట తరువాత. అందంగా ముస్తాబై వచ్చింది పవిత్ర— ''రండి బావా!'' అంటూ

''రండా! రాను!'' అన్నాను చిరుకోపంతో.

దగ్గరగా వచ్చి 'పద బావా!' అంది తన చేతిలోకి నా చేయి తీసుకుంటూ.

నా కానందమేసింది.

'అదీ.. అలా పిలు!' అన్నాను లేచి.

ఇద్దరమూ కలిసి పొలం దారిపట్టాము.

''అత్తయ్యా, మావయ్య బాగున్నారా బావా!'' అడిగింది పవిత్ర దార్లో.

ఆ.. అత్తయ్య, మావయ్య గురించే గానీ, నా గురించి అడిగేదేం లేదా?'' అన్నాను.

వింతగా నా వంక చూసి, నీ గురించి ఏమడగాలి బావా? అంది.

'కాబోయే మొగుణ్ణి గదా! ఎలా వున్నావు ? ఏం తింటున్నావు? రాత్రిళ్లు ఎలా వుంటున్నావు? అని అడగొచ్చుగా!

ముసిముసి నవ్వులు నవ్వుతూ, అందంగా సిగ్గుపడింది పవిత్ర.

''ఛ... వూరుకో బావా ఏంటా మాటలు?'' అంది చిరుకోపంతో.

అప్పటికి మేమిద్దరం పొలం గట్టుమీద వెళుతున్నాం. పవిత్ర లేడిపిల్లలా చెంగుచెంగున ఎగురుతూ పరుగెడుతోంది.

నా కలవాటు లేదేమో.. నడవడం కాస్త కష్టంగా వుంది.

అవతలి గట్టుకు చేరుకున్న పవిత్ర దార్లో రాలేక అవస్థ పడుతున్న నన్ను చూసి, 'అదేం బావా! త్వరగా రా!' అంది.

ఇబ్బందిగా నవ్వి 'నీకేం బాగా అలవాటు .. నాకలా కాదే!' అన్నాను.

''ఏంటి బావా! ద్వంద్వార్థం ధ్వనిస్తోంది!''

అబ్బే! అదేం లేదు! తడబడ్డాను నేను. మనసులో అనుకున్నాను. 'అమ్మో గడుగ్గాయే! అని

అవతలి గట్టు దాటడానికి ఎగరబోయి, సరాసరి బురదలో పడ్డాను.

కాళ్లనిండా, పాంటునిండా బురద రాసుకున్నట్టయ్యింది. గలగలా నవ్వింది గోదారిలా పవిత్ర.

ఆ నవ్వు కోసమయినా మరోసారి బురదలో పడదామనిపించింది నాకు.

"కాస్త చేయందిస్తే సామ్మేం పోయిందో...." కాళ్లకు, పాంటుకి అంటిన బురదను దులుపుతూ అన్నాను.

"నన్నూ దాన్లోకి లాగవు గదా!" అంటూనే తన చేయందించింది.

అందుకుని బయట పడ్డాను.

"అయ్యో! ప్యాంటంతా పాడయ్యింది బావా! బావి దగ్గరకు వెళ్లాక విడిచి ఇవ్వు ఉతికి ఇస్తాను!" అంది నొచ్చుకుంటున్నట్టుగా.

ఆ బురద కాళ్లతోనే పొలంలోకి వెళ్లాము.

తీరా మేం వెళ్లేసరికి మావయ్య ఇంటికి వెళ్లిపోయాడని తెలిసింది పాలేరు చెప్పడంతో.

వుసూరు మనిపించింది ప్రాణానికి.

"పద వెళదాం!" అన్నాను ఇంటి దారి పడుతూ.


"కాసేపు ఇక్కడే వుందాం బావా!" అంది గోముగా పవిత్ర.

పచ్చని చేలు, పంట పొలాలు, వీస్తున్న చల్లగాలి, గాలిలో కరిగిన మధురమైన వాసన... ఇవ్వన్నీ చూస్తుంటే నాకూ ఉండాలనిపించింది.

"సరే! కాసేపుందాం!" అన్నాను కాస్తంత ఉత్సాహంగా.

పవిత్ర పాలేరును పిలిచి వేరుసెనగ కాయలు పచ్చివి కాల్చుకురమ్మని చెప్పింది. అతనలాగేనని వెళ్లాడు.

"అలా మంచె మీద కూర్చుందాం రా



## కోరిక!

ఉరితీయబోయే ముందు ఇద్దరి ఖైదీలతో...

"మీ ఆఖరి కోరికేంటి" అడిగారు.

"నాకు తృప్తిగా ఓ పాట పాడాలనుంది" అన్నాడో ఖైదీ.

"అలాగా... మరి నీకో"!

"వాడి పాట మొదలెట్టే ముందే నన్ను ఉరి తీయండి. బాబు" చెప్పాడు రెండో ఖైదీ.

– కె.వెంకటరామారెడ్డి (కొమ్మంచిపాలెం)

బావా!'' మంచె దగ్గరకు తీసుకెళ్లింది పవిత్ర.

మంచె ఎక్కాక—''చెప్పుబావా! పట్నం విశేషాలు!'' అంది బాసింపట్టు వేసుకు కూర్చుంటూ.

పట్నం విశేషాలకేం బోల్డన్ని ఉన్నాయి గానీ. మన సంగతి మాట్లాడు. మీ నాన్న మన పెళ్లి ఈ ఏడాదయినా జరుపుతాడా? లేక మరో సంవత్సరం వాయిదా అంటాడా?–'' అన్నాను.

''నాకేం తెలుసు బావా?'' అంది అమాయకంగా.

ఏం తెలీదా! పెళ్లయ్యాక కూడా ఏం చెయ్యాలో?'' అన్నాను అల్లరిగా నవ్వుతూ.

''ఇదిగో! ఇలా మాట్లాడితే నేనిక్కడుండను!'' అంది కోపంగా

''సారీ.. సారీ.. ఏం తెలీదు అంటే అలా అడిగాను గానీ— అసలు విషయం చెప్పు'' అన్నాను చొరవగా ఆమె ఒళ్లో వాలుతూ.

కాదనకుండా నన్ను తన ఎదలకు హత్తుకుని— ''నాన్న సంగతి నీకు తెలీదా బావా! నువ్వన్నా, అత్తయ్యన్నా, మావయ్యన్నా ఎంత ప్రాణమో? వీలయినంత తొందరగా మిమ్మల్ని సంతోషపెట్టాలని నాన్న కోరిక. కాని నీకు తెలుసుగా! నాలుగేళ్లుగా పంటలు సరిగా పండక, తినడానికి కూడా బియ్యం కరువయ్యాయి. అన్నం పెట్టే రైతుకే అన్నం కరువు. ఇక పెళ్లెలా చేస్తారు?'' అంది ఎంతో ఆవేదనగా.

కాని నా మనసు అప్పటికే వశం తప్పింది. ఎత్తయిన ఆమె వక్షోజాల్లో పొంగుతున్న వేడి నన్ను వివశుణ్ణి చేస్తోంది.

ఆమె అన్న మాటలు నాకు సరిగా అర్థం కాలేదు. అసలు సరిగా విన్పించుకోలేదు నేను. నా మొహం అంతా వేడి సెగలు ఎగజిమ్ముతున్నట్టుగా, ఎర్రగా, కందగడ్డలా మారింది.

మెల్లిగా పవిత్ర మెడ మీద చేయివేసి నా పెదాలతో ఆమె పెదాలను కలపబోయాను.

''వూహూ.. అంటూనే సహకరించింది పవిత్ర.

అలా.. అలా.. ఒకరిలో ఒకరు ఒత్తిగిల్లుతూ— 'మంచె'నే 'మంచం'గా మార్చుకోబోతుండగా— ఎవరో వళ్లున నరిచినట్టుగా — ఉలిక్కిపడి లేచింది పవిత్ర.

ఎంతగా వారించినా వినకుండా, తను నాకు దూరమైంది— 'ఏమైంది పవిత్రా?'' కాంక్షగా అడిగాను నేను.

ఈ క్షణం ఆ 'అనుభవం' లేకపోతే పిచ్చి వాణ్ణవుతావేమో నన్న ఫీలింగ్ కలిగింది నాకు.

''పద బావా వెళదాం! చీకటి పడింది!'' అంది లేవడానికుద్యుక్తురాలవుతూ.

''పవిత్రా! ప్లీజ్...'' అన్నాను తన చేతిని నా చేతిలోకి తీసుకుంటూ.

''వద్దు బావా! పెళ్లయ్యేంత వరకు నేను నేనుగా ఉండాలి. నాలో 'ఇంకొకరు' ఉండకూడదు.. పద వెళదాం!'' లేచింది పవిత్ర.

నాకు విపరీతమైన కోపంవచ్చింది.

స్వర్గం అంచుదాకా వచ్చి, దర్శించకుండా వెళితే ఎంత నిరాశకు గురవుతామో,

అంతకు రెట్టింపు బాధ మొదలైంది

"నా మీద నమ్మకం లేదా పవిత్రా! మోసం చేస్తానని భయమా?" అడిగాను

నీ మీద లేక ఎవరి మీదుంటుంది బావా! నిజానికి నామీద నాకు నమ్మకం లేక, ఆగకుండా మంచెమెట్లు దిగసాగింది.

పాలేరు వేరుసెనగ కాయలు కాల్చుకుని తెచ్చాడు.

"వద్దులే! ఇంటికి వెళుతున్నాం. నువ్వు తిను.." అంటూ— "రా బావా!" అంది వెనుదిరిగి.

నిరాశగా మంచె దిగి ఇంటి దారిపట్టాను రః ఏడాదైనా మా పెళ్లి జరిపించమని మావయ్యతో చెప్పాలి! అనుకున్నాను గట్టిగా.

ఇంటి దగ్గర భోజనాల సమయంలో విషయం కదిపాడు మావయ్యా— అక్క, బావా నీ పెళ్లి గురించి హైరానా పడుతున్నారేమిట్రా?" అంటూ.

వారిదేం లేదు. ఎన్నాళ్లుగానో అనుకున్న సంబంధం కాబట్టి త్వరగా అయితే బాగుణ్ను అని అనుకుంటున్నారు. అదీ గాక నాకు హైదరాబాద్‌లో తోడుగా ఎవరూ లేరు. ఈ మధ్య హోటల్ తిండి సయించడం లేదు.. అందుకే విషయం తేల్చుకుందామని వచ్చాను అన్నాను కాస్త తీవ్రంగా.

"అమ్మా నాన్న ఏం చెప్పారు?" అడిగాడు మావయ్య.

"వీలయినంత త్వరగా పెళ్లి జరిపించమన్నారు" అన్నాను.

అయిదు నిమిషాల అనంతరం చెప్పాడు మావయ్య. ఈ మాఘమాసంలో ఏమయినా ముహూర్తాలున్నాయేమో కనుక్కొని ఉత్తరం వ్రాస్తానని చెప్పు" అన్నాడు ఓ నిశ్చయానికి వచ్చిన వాడిలా.

"మరి డబ్బు సంగతి..." అంది అత్తయ్య మధ్యలో కల్పించుకుంటూ

ఎంత కాలమని వారిని ఆగమందాం చెప్పు. స్వంత మనుషులు కాబట్టి ఇంత కాలమైనా ఆగగలిగారు. అదీ మనమీద వున్న అభిమానంతో. వేరే చోటికి వెళితే వారికి

## పెద్ద భాష

ప్రపంచంలోని అన్ని భాషల్లోనూ అత్యంత ఎక్కువ పదాలున్న భాష ఇంగ్లీష్. దీనిలో 5 లక్షల సాధారణ పదాలు, 3 లక్షల సాంకేతిక పదాలు వున్నాయి. ఇంకా ప్రతి సంవత్సరం ఇతర భాషల నుండి 500 నుండి 5 వేల పదాల వరకు దీనిలో చేరుతున్నాయి.

ఎ డాక్టర్ లక్ష్మి



సంబంధాలు కరువా? అప్పో సప్పో చేసి ఆ కార్యం కాస్త అయ్యిందనిపిస్తే, అప్పు సంగతి తీరిగ్గా ఆలోచించవచ్చు!'' అన్నాడు స్థిరంగా

నా కళ్లల్లో మెరుపు, పవిత్ర మొహం మెరిసింది.

డబ్బు గురించి అంతగా ఇబ్బంది అయితే నాకు ఉత్తరం వ్రాయండి మావయ్య అడ్జస్టు చేసుకుందాం అన్నాను నా వంతు సహకారాన్ని అందిస్తూ.

చిన్నగా నవ్వాడు మావయ్య.

నీ అంత ఉన్నతోద్యోగి కట్నం లేకుండా నా పిల్లను చేసుకోవడమే గొప్ప. ఇంకా ఎదురు డబ్బులు కూడా వసూలు చేయనా? వద్దులే. అంత మాత్రం అభిమానం చూపావు! అదే పదివేలు అన్నాడు ఆనందంగా.

భోజనాలు ముగించి బయటకు వెళుతుండగా ఎదురైై అంది పవిత్ర— ''థాంక్స్ బావా! నీ మంచి మనసుకి''

ఈ థాంక్స్ సాయంత్రం మంచె మీద చెప్పుండాల్సింది.. అన్నాను నవ్వుతూ.

''మూడు ముళ్లు పడనీ... ప్రతిరోజూ ఓ థాంక్సే... నవ్వుతూ వెళ్లిపోయింది.

''అమ్మదొంగా.. డబుల్ మీనింగ్...'' ఆశ్చర్యంతో కళ్లు తెరిచాను నేను.

